మంగళగిరిలో సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక మేజార్టీతో గెలుపొంది నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులుగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా బుధవారం మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు చోట్ల బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవాడ దుర్గారావు, గాజులు శ్రీనివాసరావు, గుంటి నాగరాజు, ఆకురాతి నాగేంద్ర, జొన్నాదుల బాలకృష్ణ, మన్నవ అశోక్, కొప్పుల మధుబాబు, వెలగపాటి విలియం, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడికొండ : విజయవాడ సమీపంలోని కేసరి పల్లెలో టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి మండలంలోని టీడీపీ శ్రేణులు బుధవారం తరలి వెళ్లారు. ఉదయం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బస్సులు, కారులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా ప్రమాణ స్వీకారానికి వెళ్లారు. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టపాసుల మోత మారుమ్రోగింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-తుళ్ళూరు : అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు లో తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రమాణ స్వీకారానికి వచ్చి వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పురి నరేష్ చౌదరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి దానినేని శ్రీనివాసరావు, తుళ్లూరు పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు, పువ్వాడ గణేష్ పాల్గొన్నారు.

అమరావతిలో రైతుల సంబరాలు : రాజధాని ప్రాంతమైన అమరావతి రైతులు, మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో టీడీపీ రైతు జెండాలు చేత బూని రోడ్డుపైకి వచ్చి సంబరాల్లో మునిగిపోయారు. రైతు శిబిరాల్లో ఎస్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. అమరావతి రైతుల పాదయాత్రలో భాగమైన రైతు ప్రచార రథం కలియుగ వెంకటేశ్వర స్వామి వారి రథంతో సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

వెలగా వెంకటప్పయ్య జయంతి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక నెహ్రూరోడ్డులోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో బుధవారం డాక్టర్ వెలగా వెంకటప్పయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలపాటి కళావతి, రవీంద్రపీఠం శాశ్వత సభ్యులు పావులూరి శ్రీనివాసరావు, వెలగా వారు గ్రంథాలయానికి చేసిన నిస్వార్థ సేవలను కొనియాడారు. అధ్యక్షులు డా.అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ వెలగా శతాధిక గ్రంథాలు వ్రాయడమే కాకుండా ఎందరో అభ్యుదయ రచయితలకు మార్గదర్శకులని, అందరి హృదయాలలో ఆయన చిరస్మరణీయులని అన్నారు. గ్రంథాలయాధికారిణి రమాదేవి మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం వెలగా జయంతి, వర్ధంతులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పేరిట పలు అరుదైన రికార్డులు

విశాలాంధ్ర-గుంటూరు : నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాల్గో సారి ప్రమాణ స్వీకారం చేసారని, ఇది చరిత్రలో చెరపలేనిదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు 4సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి ముఖ్యమంత్రిగా ఆ తర్వాత ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2 సార్లు ముఖ్యమంత్రిగా, 2004-2014 వరకు 10 యేళ్ల సుదీర్ఘ కాలం ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిగా..ఎక్కువ కాలం ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు పేరిట రికార్డు నమోదు చేశారు. బహుశా ఈ రికార్డును ఏ రాజకీయ నాయకుడు అధిగమించలేరన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK SUBHANI** (Old Name), S/o. **PATTAN JAN SAIDA**, Resident of Door No.2-19, Pathuru, Pedakakani Village and Mandal, Guntur District - 522509, Andhra Pradesh. I have changed my name as **PATTAN SUBHANI KHAN** (New Name) S/o. **PATTAN JAN SAIDA**. Hereafter my name is known as **PATTAN SUBHANI KHAN** (New Name) S/o. **PATTAN JAN SAIDA**.

CHANGE OF NAME

I, **JC-311690N**, Rank: Sub Maj, Name: **SHAIK TAJUDDIN**, is presently residing at H.No. 17-6-24A, Mubarak Nagar, Near Rotary Club, SPP Road, Vill, Post & Tehsil - Ponnur, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522124, India. I have changed my daughter's name from **KHURSHEEDA BEGUM** to **SHAIK KHURSHEEDA BEGUM** with her original name vide affidavit dated 12-June-2024 before Advocate & Notary of Guntur, Guntur Distt, Andhra Pradesh State, PIN - 522003.

CHANGE OF NAME

I, **JC-311690N**, Rank: Sub Maj, Name: **SHAIK TAJUDDIN**, is presently residing at H.No.17-6-24A, Mubarak Nagar, Near Rotary Club, SPP Road, Vill, Post & Tehsil - Ponnur, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522124, India. I have changed my daughter's name from **NAFEESA** to **SHAIK NAFEESA** with her original name vide affidavit dated 12-June-2024 before Advocate & Notary of Guntur, Guntur Distt, Andhra Pradesh State, PIN - 522003.

CHANGE OF NAME

I, **AYESHA SHAIK** W/o. **JC-311690N**, Rank: Sub Maj, Name: **SHAIK TAJUDDIN**, is presently residing at H.No.17-6-24A, Mubarak Nagar, Near Rotary Club, SPP Road, Vill, Post & Tehsil - Ponnur, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522124, India. I have changed my name from **AYESHA SHAIK** to **SHAIK AYESHA** with my original name vide affidavit dated 12-June-2024 before Advocate & Notary of Guntur, Guntur Distt, Andhra Pradesh State, PIN - 522003.

మంత్రివర్గంలో గుంటూరు జిల్లాకు పెద్దపీట

▫ నారా లోకేష్, నాదెండ్ల మనోహర్‌లకు కీలక మంత్రి శాఖలు కేటాయించే అవకాశం

నారా లోకేష్

విశాలాంధ్ర-గుంటూరు : అమరావతి రాజధాని ప్రాంతంలోని గుంటూరు జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో పెద్దపీట వేశారు. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతి నుండి పాలన సాగించ నుండగా మంగళగిరి నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన లోకేష్‌కు, జనసేన పార్టీ తరపున తెనాలి నుండి విజయం సాధించిన నాదెండ్ల మనోహర్‌లకు మంత్రివర్గంలో స్థానం లభించింది. నాదెండ్ల మనోహర్‌కు రెవెన్యూ శాఖ, నారా లోకేష్ కు పంచాయతీరాజ్, ఐటీ శాఖలను కేటాయించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. మరోవైపు ముఖ్యమంత్రి సైతం తన వద్ద కీలక మంత్రి పదవులను ఉంచుకునే అవకాశం ఉంది. దీంతో మంత్రివర్గంలో రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలుస్తుంది. గత ఐదేళ్లుగా అభివృద్ధికి దూరమైన గుంటూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమా లను పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

నాదెండ్ల మనోహర్

ధూళిపాళ్లకు నిరాశ

విశాలాంధ్ర-పొన్నూరు : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్‌లో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకు నిరాసే మిగిలింది. 1994, 99, 2004, 09, 14, 24 6 సార్లు విజయాలు సాధించి సీనియర్ జాబితాలో చేరిన నరేంద్రకు బుధవారం రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో చోటు దక్కలేదు. దీంతో నియోజకవర్గ స్థాయి తెదేపా శ్రేణులు అసంతృప్తితో ఉండి సోషల్ మీడియా వేదికగా పార్టీపై తీవ్ర అసంతృప్తి గుప్పిస్తున్నారు. ఏదేమైన వేసి చూడాల్సిందే.

దళితులు సమస్యలను పరిష్కరించాలి

- కారుమంచి రామారావు కేంద్ర మంత్రి చిరాగ్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : దేశంలో, ఇటు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయని, ఈ సంఘటనలపై పార్లమెంట్‌లో చర్చించి కఠినమైన చట్టాలను తీసుకు రావాలని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమంచి రామారావు కేంద్రమంత్రి చిరగ్ పాశ్వాన్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. తన తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ లాగా దళితుల సమస్య లపై అవగాహన కలిగి వాటి పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని చిరగ్ పాశ్వాన్ అన్నారు. చిరగ్ పాశ్వాన్ మంగళగిరిలోని లోక్ జనశక్తి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన కారుమంచి రామారావు వినతి పత్రాన్ని అందించారు.

బ్రతికి ఉన్న వారి పేర్లతో ఉన్న ప్రభుత్వ పథకాల పేర్లను మార్చాలి

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న లాంటి బ్రతికి ఉన్న వారి పేర్లతో ఉన్న పథకాల పేర్లను మార్చాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. అవసరమైతే అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని, నూతన మంత్రి వర్గ కూర్పు అన్ని ప్రాంతాల, కులాల, మతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంచి టీం ను నారా చంద్ర బాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. వైకాపా పాలనలో ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని, అరాచక పాలన, అభివృద్ధి నిరోధక పాలనను ఓటర్లు కసితో తిరస్కరించారన్నారు. గత ప్రభుత్వ అవి నీతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, తద్వారా భవిష్యత్తులో రాజకీయ, అధికార అవినీతిలకు ఆస్కారం లేకుండా చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఓటర్లు సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలన్నారు. ప్రతీకార చర్యలుండరాదని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగాలని కోరుకున్నారని వివరించారు. బూతులు మాట్లాడే నేతలను, అరాచక, అవినీతి శక్తులను ప్రజలు ఓడించారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. విధ్వంసాలు, కక్ష సాధింపు చర్యలుండవని, తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని గమనించి స్థానిక నేతలు ప్రతీకార చర్యలకు, దాడులకు ఆస్కారం ఇవ్వరాదని లక్ష్మణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు, లోకేష్‌కు, జాస్తి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి చరిత్ర సృష్టించిన నారా చంద్రబాబు నాయుడుకు, యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొంది రాష్ట్రంలో టీడీపీని విజయ పథనా నడిపించిన రథసారధి నారా లోకేష్‌కు అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నారా లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర మంత్రివర్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడుకు, అనగాని సత్య ప్రసాద్‌కు, ఇతర గౌరవ మంత్రివర్గ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కి నవశకం లాంటి స్వర్ణాంధ్ర రూపుదిద్దుకోనున్నదన్నారు. అమరావతి రైతుల త్యాగాలు.. కష్టాలు..చీకటి రోజులు మంగళవారంతో తొలగి మంచి రోజులు వచ్చాయని అన్నారు. ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దే దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కంకణం కట్టుకోవడం అనేది అభినందనీయమని కొనియాడారు.

ప్రజా పరిపాలనకు నాంది : శివరామయ్య

- టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి శివరామయ్య

విశాలాంధ్ర-గుంటూరు : నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం రాష్ట్రంలో ప్రజా పరిపాలనకు నాంధి అని గుంటూరు టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య పేర్కొన్నారు. బుధవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా టీడీపీ కార్యాలయం లో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కంచర్ల శివరామయ్య మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో కొనసాగిన రాక్షస పాలనకు అంతం మొదలైందన్నారు. వైసీపీ పాలనలో ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబును వారి కుటుంబాన్ని అవమానపరిచారని, వైసీపీ నాయకులు గౌరవ సభను కౌరవ సభగా మార్చిన నేపథ్యంలో గౌరవ సభలో నేను ముఖ్యమంత్రిగానే అడుగుపెడతానని ఆనాడే చంద్రబాబు శపథం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీ అరాచక పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి అండగా నిలిచి అఖండ విజయాన్ని అందించారని పేర్కొన్నారు. చంద్రబాబు సుపరిపాలనలో ఈ రాష్ట్రానికి అమరావతి రాజధాని నిర్మాణం జరగాలని, పోలవరం పూర్తి కావాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి వర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు, రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, కొత్తూరి వెంకట్, బొబ్బిలి రామారావు, మల్లెంపూడి శ్రీనివాసరావు, గుడిమెట్ల దయారత్నం, షేక్ చిన్న బాజీ, కె.యం.ఇ హుస్సేన్, బత్తిన శంకర్, మాదాల చిన కొండలరావు, గట్టి శ్రీనివాస్, వకుళాదేవి, ఇంకొల్లు భగత్, మాదాల శివకొండలరావు, పఠాన్ హుస్మాన్ ఖాన్, ముంజంపల్లి శివకుమార్, పాల్గొన్నారు.

పెరిగిపోతున్న పేద ధనిక మధ్య అంతరాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్పొరేట్ సంస్కృతి పుణ్యమా అని విద్యా సంస్థల్లో పేద, ధనిక అంతరాలు పెరిగిపోతున్నాయని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారాయని దుయ్యబట్టారు. బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'విద్య, వైద్య వ్యవస్థల్లో సమూల మార్పులు రావాలి' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్య, వైద్య సదుపాయాలు పేదలకు ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నాయని విమర్శించారు. మోయ లేని ఫీజుల భారంతో పేదల పిల్లలు ఎక్కువ శాతం మున్సిపల్ ప్రభుత్వ స్కూల్స్‌కే పరిమితమ వుతున్నారని అన్నారు. విద్య, వైద్య వ్యవస్థలు రెండూ ప్రభుత్వ ఆధీనంలో నడిస్తే చాలా ప్రభుత్వ పథకాలు అవసరం లేకుండా పోతాయన్నారు. పేరెంట్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ఐప్యాడ్‌లకు అతుక్కుపోతున్నారని, అద్భుతంగా గడపాల్సిన బాల్యం యాంత్రికంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేట్ స్కూల్స్‌లో ఆటలాడించటం, సంగీతం, నృత్యం లాంటివి ఉండవని, సబ్జెక్టులు బట్టీ పట్టించటం తప్ప ఏమీ చేయరన్నారు. యోగా శిక్షకులు ఇందు శేఖర్ మాట్లాడుతూ పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులకు వెళ్ళేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇస్తున్నా.. అవి చాలని పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఈ చర్చా కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, చంద్రయ్య, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనివర్శిటీ వద్ద బాణసంచా పేల్చి సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వ విద్యాలయంలోని టిఎన్‌టీయూసీ, టిఎన్‌ఎస్‌ఎఫ్ సంఘాలు బాణాసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. ముందుగా డైక్‌మన్ ఆడిటోరియంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థి ఉద్యోగ సంఘ నాయకులు వర్సిటీ ముఖద్వారం వద్దకు వచ్చి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందుచూపు గల నాయకుడిగా చంద్రబాబుకు గొప్ప పేరు ఉందని, దానిని నిజం చేస్తూ ప్రపంచం గర్వించేలా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని నిర్మిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పన వంటివి పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు డాక్టర్ వెంకట రమణ, టీఎన్‌టియుసి అధ్యక్షుడు వి.విష్ణు ప్రసాద్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్.కోటేశ్వరరావు, ఎల్.రాంబాబు, ఎన్.కోటేశ్వర రావు, ఎన్.సాంబయ్య, ఆర్.ఆనంద్, కనకరాజు, ఎ.గోపి, కె.అభిషేక్, ఎన్.శ్రీనివాసరావు, ఎన్.నాగేశ్వర రావు, వి.వరప్రసాద్, ఏంవిఎస్ ప్రభాకర్, ఎన్.విజయ్, టీపి సురేంద్ర రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా

- కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖామంత్రి చిరాగ్ పాశ్వాన్

విశాలాంధ్ర-మంగళగిరి : లోక్ జనశక్తి (రామ్ విలాస్) పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ మంగళగిరి జాతీయ రహదారి ప్రక్కన లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర కార్యాలయంను బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నా తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్‌కు మంచి అనుబంధం ఉందన్నారు. అదే బాటను నేను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల విధానంపై అధ్యయనం జరిపి దేశంలో అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని కేంద్రమంత్రి తెలిపారు. లోక్ జనశక్తి పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యముగా పనిచేస్తానన్నారు. చంద్రబాబు మంచి విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కూటమికి అభినందనలు తెలిపారు. క్యాబినెట్ మంత్రిగా తొలిసారిగా మంగళగిరి రావటం ఆనందంగా ఉందన్నారు. ఎన్‌డిఏ భాగస్వామ్యం బిజెపికి మద్దతు సంతోషం కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు చందోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, కేంద్రమంత్రి ఘనస్వాగతం పలికారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారుమంచి రామారావు, మద్దిరాల రమేష్, కొల్లి నారాయణరావు, కొల్లి మురళీకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఉపాధ్యాయ, పెన్షనర్లకు
ఇంక్రిమెంట్ ఇవ్వాలి

▲ ఏపీ జీఈఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 2020 పీఆర్సీలో ఉద్యోగులకు ప్రభుత్వం మోసపూరిత హామీ వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లందరూ ఆర్థికంగా నష్టపోయారని, తిరిగి ఆ నష్టాన్ని భర్తీ చేయుటకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు మంచి పీఆర్సీ, ఐఆర్, డీఏ, పెండింగ్ బకాయిలను విడుదల చేసి ఉద్యోగులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవియస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య, నగర కోశాధికారి ముప్వ శ్రీనివాసరావు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే డయాగ్నోస్టిక్స్ ఎంఆర్ఐ స్కాన్ పేదలకు మంచినీరు, బెంచీలను ఏర్పాటు చేయాలి

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఆర్‌కె డయాగ్నోస్టిక్స్ ఏంఆర్ఐ స్కాన్ యాజమాన్యం పేద రోగులకు అవసరమైన మంచినీరు, బెంచీ లను ఏర్పాటు చేయాలనీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. బుధవారం ఆసుపత్రిలోని ఏంఆర్ఐ స్కాన్ వద్ద రోగులు నేలపై కూర్చుని ఉండటాన్ని ఆయన గమనించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏంఆర్ఐ స్కాన్ కోసం రోజుకు వందల మంది పరీక్షల కోసం వస్తున్నారని, రోగుల సహాయకులు బెంచీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల నేలపై కూర్చోవడం బాధాకరంగా ఉందన్నారు. వెంటనే ఆ ప్రాంతంలో బెంచీలను ఏర్పాటు చేయడమే కాకు ండా మంచినీటి వసతి కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధు లకు చెప్పాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ స్కాన్ పరీక్షలు వంద చేస్తుండటం వల్ల ఒక్కొ క్కసారి పరికరం మరమ్మతులకు గురవుతున్నదని, ఒక్కొక్కసారి అర్ధరాత్రి సమయంలో ఏఆర్ఐకు రమ్మని చెప్పడం భావ్యం కాదని, గతంలో ఏంఆర్ఐ స్కాన్ సమీపంలో వృధా నీరు కారిపోవడం వల్ల ఆ ప్రాంతమంతా చిత్తడి చిత్తడిగా మారిందని, సిబ్బంది కష్టపడి వృధా నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారని ఏంఆర్ఐ స్కాన్ వద్ద రోగులు వారి సహాయకులు సహకరించాలని కోరారు. దానివల్ల స్కాన్‌లు ఎక్కువగా చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఏంఆర్ఐ స్కాన్ చేయించుకోవాలంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.4 వేల నుంచి రూ.8 వేల రూపాయలు తీసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో ఏంఆర్ఐ స్కాన్ పరీక్షలు ఉచితంగా చేస్తారని, ఎవరు కూడా రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

ట్రామా ఐసీయూ నుంచి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని ట్రామా ఐసీయూను సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డుగా మారుస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆసుపత్రిలోని ట్రామా ఐసీయూను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం కొత్తగా వచ్చిందని, ట్రామా ఐసీయూ వార్డులో నాలుగైదు పడకలు ఉన్నాయని, వాటి స్థానంలో పది పడకలతో ఉన్న సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీకి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ విభాగానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అండ్ కోటి వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో రోగులకు సేవలు అందిస్తారన్నారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డుకు అవసరమైన సదుపాయాలని కల్పించాలని సిబ్బందికి అయన ఆదేశించారు. ఈ ఆసుపత్రి చరిత్రలో ఈ విభాగం రాలేదని, కొత్తగా ఈ విభాగం రావడం వల్ల రోగు లకు ఎంతో సేవలు అందించేందుకు అవకాశం వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డుకు 40 పడకలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, లివర్ గ్యాస్ట్రో ఎంటరాలజి ఆపరేషన్లు కూడా త్వరలో చేయనున్నట్లు ఆయన వివరించారు. క్లిష్టమైన ఆపరే షన్లు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జ ఆర్‌ఏంఓ డాక్టర్‌సతీష్ కుమార్, డాక్టర్ కోటి వెంకటేశ్వరావు, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆశ రోజని, గంగమ్మలు పాల్గొన్నారు.

తెనాలిలో టీడీపీ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక బస్టాండ్ ఔట్‌గేట్ ఎదురు ఈగల్ రెస్టారెంట్ వద్ద గల ఈదర వెంకటపూర్ణచంద్ కార్యాలయంలో బుధవారంరాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకటపూర్ణచంద్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకా రం చేసిన చంద్రబాబుకు, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, మిగతా మంత్రులకు అభినందనలు తెలియజేస్తూ బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కన్నెగంటి మురళీకృష్ణ, కాకు మాను ఉపేంద్ర, పావులూరి రాంబాబు, చాట్రగడ్డ ఆంజనేయులు, యర్రగుంట్ల మహేష్, నరేంద్ర, ఆలపాటి కిరణ్, భాస్కర్, సత్యనారాయణ, ప్రసాద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మంత్రివర్గంలో సీనియర్లకు మొండి చెయ్యి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : నూతన మంత్రి వర్గంలో పల్నాడు జిల్లా నుంచి ఎవరికీ అవకాశం దక్కలేదు. జిల్లాలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా ఏడుకు ఏడు స్థానాలు, ఎంపీ స్థానం టీడీపీ కైవసం చేసుకుంది. గెలిచిన ఏడుగురు టీడీపీ ఎమ్మెల్యేల్లో పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. నూతన మంత్రివర్గంలో పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు అవకాశం లభించలేదు. సత్తెనపల్లి నుంచి గెలుపొందిన సీనియర్ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణకు కాపు కోటాలో బెర్త్ లభిస్తుందని అందరూ భావించినప్పటికి అవకాశం లభించలేదు. గురజాల ఎమ్మెల్యే సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు నాలుగు సార్లు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మూడుసార్లు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఐదుసార్లు గెలిచినప్పటికీ కూడా మంత్రివర్గంలో స్థానం దొరకలేదు. వెనుకబడిన పల్నాడు జిల్లా నుంచి ఎవరికైనా స్థానం కల్పిస్తే బాగుండేదనే అభిప్రాయాలు ఈ ప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ గెలిచిన ప్రతిసారీ ఇక్కడ నుంచి ఎవరో ఒకరికి మంత్రి వర్గంలో స్థానం లభించేది. నేడు జరిగిన నూతన మంత్రి వర్గంలో పల్నాడుకు ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు నిరాశ చెందారు. వైసీపీ ప్రభుత్వంలో పల్నాడు ప్రాంతం నుంచి అంబటి రాంబాబుకు స్థానం కల్పించటం జరిగింది. టీడీపీ ప్రభుత్వం మాత్రం ఇక్కడ నుంచి ఎవరి పేర్లు పరిశీలించకపోవడం విశేషం. మొత్తం ఏడు సీట్లలో గెలిచిన వారిలో నలుగురు కమ్మ వర్గానికి చెందిన వారు ఉండగా, ఇద్దరు కాపు, ఒకరు రెడ్డి వర్గానికి చెందిన వారు ఉన్నారు. గెలిచిన నలుగురు కమ్మల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు అత్యంత సీనియర్లు. వెనుకబడిన పల్నాడు ప్రాంతం నుంచి మంత్రి పదవి లభించినట్లయితే పల్నాడు అభివృద్ధికి ఇతోధికంగా దోహద పడేవారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇద్దరు కమ్మలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన నేపథ్యంలో పల్నాడు జిల్లా నుంచి ఎవరికీ అవకాశం లభించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రివర్గ కూర్పులో పల్నాడు జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో పల్నాటి ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు.

మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-మాచర్ల : పాలకులెందరూ మారినా మాచర్ల నియో జకవర్గం అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం లో రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి మాచర్ల నియో జకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన వారే 10 మంది ఎమ్మెల్యేలుగా పదవులు పొందారని, కానీ ఆ మండలం కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వెల్దుర్తి మండలం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కూత వేటు దూరంలో ఉన్నా తాగు, సాగునీరుకు ప్రజల దూరమయ్యారని, మండలంలో కావలసినంత ప్రభుత్వ భూములు ఉన్నా కనీసం ఒక్క పరిశ్రమనైన ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేలా ఆలో చించ లేకపోయారన్నారు. ఈ సారైనా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి వెల్దుర్తి మండలంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని, కక్షలు కార్పణ్యాలకు దూరంగా ఉండి అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు షేక్ బాబు, వంగపాటి నాగరాజు, షేక్ షకీర్అలీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్ళిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు మండల టీడీపీ తమ్ముళ్లు బుధవారం గన్నవరం వెళ్ళి నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రమేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం అరాచకాలు భరించి ప్రజల వైపున పోరాటాలు నిర్వహించి అనేక సమస్యలు వచ్చినప్పటికీ ఎదుర్కొని నిలిచామన్నారు. పెదకారపాడు నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ సహాయ సహకారాలతోటి వైసీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. మే 13 సరిగా జరిగిన సార్వ త్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి శాసనసభ్యులు భాష్యం ప్రవీణ అత్యధిక మెజార్టీతో గెలిచిన భాష్యం ప్రవీణ్ మేరకు గన్నవరం ప్రమాణ స్వీకారంకి వెళ్ళినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్ గోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, పువ్వాడ హనుమంతరావు, మోదుగుల చంద్రశేఖర్, మక్కిన సాగర్, ఆంజనే యులు, ముంతాజు, షేక్, అజముల భాష్యం ఆంజనేయులు తరలివెళ్ళారు.

ఉచితంగా టీ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం కొలువుదీరిన శుభతరుణాన అభిమాన నాయ కుల ప్రమాణ స్వీకార మహోత్స వాన్ని ఆనందంగా జరుపుకు ంటూ పట్టణానికి చెందిన పల్నాడు రోడ్డులోని సద్దాం టీ స్టాల్ యజమాని షేక్ సద్దాం వేకువ జాము నుండి తన టీ స్టాల్ వద్దకు వచ్చే తే నీరు ప్రియులకు టీని ఉచితంగా పంపిణీ చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్య మంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రు లుగా జనసేనాని పవన్ కల్యాణ్, నారాలోకేష్, మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని పురస్క రించుకొని తన అభిమానాన్ని ప్రజలతో పంచుకునేందుకు బుధవారం ఫ్రీ టీని అందజేసి నట్లు సద్దాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వృద్ధాశ్ర మం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు షేక్ దస్తగిరి, యువ నాయకులు లింగయ్య యాదవ్, పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు మంత్రివర్గంలో మొండి చెయ్యి

- ఎన్నికల్లో ప్రాణాలొడ్డి వైసీపీ దాడులను ఎదుర్కొన్న టీడీపీ నాయకులు
- జిల్లాలో గెలిచిన సీనియర్లను సైతం పరిగణలోకి తీసుకోని చంద్రబాబు
- నైరాశ్యంలో టీడీపీ శ్రేణులు



విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మంత్రివర్గంలో పల్నాడు జిల్లాకు మొండి చెయ్యి ఎదురయింది. వెనుకబడిన పల్నాడు జిల్లాకు మంత్రి వర్గంలో స్థానం లభించలేదు. నరసరావు పేట పార్లమెంటు తో సహా ఏడు నియోజకవర్గాల్లో తెలుగు దేశం పార్టీ అభ్య ర్థులు ఘనవిజయం సాధించారు. జిల్లా నుండి గెలు పొందిన సీనియర్లను సైతం చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకోకపోవడంతో టీడీపీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. గత 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలుకావడంతో పల్నాడు ప్రాంతంలోని గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులు, వేధింపులతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇళ్ళు పొలాలను బీళ్ళు పెట్టి ఊళ్ళు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఐదేళ్ల పాటు వనవాసం చేసి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాలకు చేరుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా పల్నా డులో టీడీపీ శ్రేణులపై పెద్ద ఎత్తున దాడులు, గొడవలు జరిగాయి. పలువురు నాయకులకు, మహిళలకు తలలు పగిలి రక్తం ఏరులైపారింది. పల్నాడులో జరిగిన దాడుల పై భారత ఎన్నికల సంఘం స్పందించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సిట్'ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది. కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలు, సీఐలపై సస్పెన్షన్ వేటు వేసింది. ఎన్నికల సందర్భంగా పల్నాడులో జరిగిన గొడవలు జాతీయ స్థాయిలో సంచలనం కలిగించాయి. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పల్నాడు జిల్లాకు చెందిన విడుదల రజిని, అంబటి రాంబాబులకు మంత్రి పదవులు దక్కాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి లభించింది. దీంతో ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం జిల్లాలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయి దౌర్జన్యాలు, అక్రమాలు, అవి నీతి కార్యక్రమాలతో పాటు టీడీపీ శ్రేణులపై దాడులకు పాల్పడ్డారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో పల్నాడు జిల్లాకు మంత్రి పదవి లభిస్తుందని, తమ బాధలను చెప్పుకొనేందుకు జిల్లాలో మంత్రి అందుబాటులో ఉంటా రని టీడీపీ శ్రేణులు ఆశగా ఎదురు చూశారు. జిల్లా నుండి విజయం సాధించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణకు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీడీపీ అధ్యక్షునిగా, పార్టీ కష్టకాలంలో కార్యకర్తలు అండగా నిలి చిన జీవి ఆంజనేయులకు, పల్నాడులో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసిన జూలకంటి బ్రహ్మారెడ్డిలలో ఒకరికి ఖచ్చితంగా మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని టీడీపీ నాయకులు ఎదురు చూశారు. నూతన మంత్రి వర్గంలో పల్నాడు జిల్లాకు స్థానం లభించకపోవడంతో ఆశావా హులు నిరాశ చెందగా పార్టీ శ్రేణుల్లో నైరాస్యం నెల కొంది. మంత్రివర్గ విస్తరణలోనైనా పల్నాడుకు స్థానం లభిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ఆశిస్తున్నారు.

ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలోని ఎస్సీ (మాదిగ) కాలనీలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మా నంద రెడ్డి, ఎన్డీయే కూటమి శాసనసభ్యులందరికీ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అలాగే దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు, అంబేద్కర్ వాది దళిత బహుజన, బడుగు బలహీన వర్గాల నాయ కుడు కుక్కమూడి ప్రసాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగ బ్రహ్మయ్య దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ముటుకూరు ఏఈఎలిసి చర్చి పాస్టర్ రెవరెండ్ పేరుపోగు ఏసురత్నం మాట్లాడారు. టీడీపీ నాయకులు లింగా బ్రహ్మయ్య దొండపాటి చెన్నయ్య, దొండపాటి అనంతరామయ్య, లింగా సాంబయ్య, జనసేన పార్టీ దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీను, నర్రా సుబ్బారావు, దొండపాటి అచ్చయ్య, మాచర్ల యోహాను, మాచర్ల దేవదానం, మాచర్ల ప్రసాదు, మాచర్ల లోకయ్య మాచర్ల సామేలు, మాచర్ల రవీంద్రబాబు, పులిమెల అబ్రహం, కుక్కమూడి కోటేశ్వరరావు, కుక్క మూడి ఏసోబు, కుక్కమూడి బద్రి,బోనిగే రమేష్ బాబు, మాచర్ల వెంకటరామయ్య, మాచర్ల సామలు, మాచర్ల ఇశ్రాయేలు, తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

యువతరానికి మంత్రివర్గంలో పెద్దపీట : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : అన్నివర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్రమంత్రివర్గ కూర్పు అద్భుతంగా కుదిరిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమి మంత్రివర్గంలో ఏకంగా 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయంగా, ముఖ్య మంత్రి చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనంగా అభివర్ణించారాయన. నవ్యాంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు, క్యాబినెట్ మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అన్ని ప్రాంతాలు, అన్ని జిల్లాలు, అన్నివర్గాలకు ప్రాధాన్యం లభించేలా మంత్రుల ఎంపి కలో చంద్రబాబు జాగ్రత్తలు తీసుకు న్నారని కితాబిచ్చారు. ముగ్గురు మహిళ లకు కూడా చోటు కల్పిస్తూ, సీనియర్ల, యువత, విద్యావం తులు, అనుభవజ్ఞుల మధ్య సమతూకం పాటిస్తూ మంత్రి వర్గాన్ని రూపొందించారన్నారు. తొలిసారే గెలిచన వాళ్లలో 10మందిని మంత్రు లుగా ఎంచుకోవడం ద్వారా కూడా కొత్తతరానికి మెరుగైన ప్రాతినిధ్యం కల్పించినట్లైందన్నారు. మంత్రివర్గ స్వరూపాన్ని చూస్తే నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకా శం ఇచ్చారని, అదే సమయంలో 8 మంది బీసీలు, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, వైశ్యు ల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా అందరి ఆశలు, ఆకాం క్షలు నెరవేర్చేలా చూశారన్నారు. సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునర్నిర్మాణ సవాళ్ల ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంచుకున్న ఈ జట్టు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందనీ జీవీ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్డీయే కూటమి గెలుపుపై గిరిజనుల హర్షం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం సాధించి చంద్ర బాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం తో మాచర్ల మండలం లోని బ్రహ్మా నందపురం తండాలో గిరిజన నాయ కులు బుధవారం సంబరాలు జరుపు కున్నారు. టీడీపీ జిల్లా గిరిజన నాయకుడు కరంటోత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు నృత్యాలు చేస్తూ, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. పాండు నాయక్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్ర మంలో టీడీపీ మండల గిరిజన నాయకుడు మల్లినాయక్, రవి నాయక్, ఉపాధ్యక్షుడు తర్యా నాయక్, లక్ష్మ నాయక్, బాలు నాయక్, భీమలా నాయక్, గమ్ము, మంత్రు నాయక్, జయేంద్రర్, వాసు నాయక్, గంటా ధనుంజయతరావు, వారాల రమేష్, ముడిగే విజయరాజు, గొట్టిముక్కల బాబు, గుండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ యల్లాప్రగడ మల్లిఖార్జునరావు ఆధ్యాత్మిక, సాహితీ సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మూడున్నర దశాబ్దాలకు పైగా పత్రిక రంగంతో పాటు సాహిత్య వేత్తగా వేలాది వ్యాసాలు, ఆధ్యాత్మిక సామాజిక చైతన్య గ్రంథాలు వ్రాయడం ద్వారా కోట్లాది ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ప్రవాస ఆంధ్రులు అభిమానాన్ని చూర గొన్న డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు సాహితీ రంగ లబ్ద ప్రతిష్టుడని గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి పేర్కొన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై గ్రంథాలయ జ్యోతి డాక్టర్ వెలగా వెంకట ప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదికపై డాక్టర్ మల్లికార్జునరావు వ్రాసిన 'మన పురాణాలు-కథా సంపుటాలు' ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాలను శాసనసభ్యురాలు మాధవి ఆవిష్కరించి తొలి ప్రతులను భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులకు అందజేశారు. అనంతరం డాక్టర్ మల్లికా ర్జునరావు ఇందిరా శేష దంపతులను ఘనంగా సత్కరించారు. ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త మల్లాది కైలాస్ నాథ్ మాట్లాడుతూ బహు గ్రంథకర్తగా, వ్యాసకర్తగా, పత్రికా వ్యాసంగా రచయి తగా డాక్టర్ యల్లాప్రగడ ముఖముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా కార్యక్రమంలో నిఘంటువు నిర్మాత పెద్ది సాంబశివ రావు, పావులూరి శ్రీనివాసరావు, దేవస్థానం కార్యదర్శి బొర్రా ఉమామహే శ్వర రావు, సహాయ కార్యదర్శి, ఊటుకూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెదనందిపాడు : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పెదనందిపాడులో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లడానికి చంద్రబాబు నాయుడు అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన అన్ని పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందడానికి చంద్రబాబు నాయుడు ప్రణాళిక రూపొం దించారని, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకా రంతో ఎమ్మెల్యే రామాంజనేయులు నియోజక వర్గం అభి వృద్ధికి కృషి చేస్తారన్నారు. గ్రామంలో అర్హులైన అందరి లబ్ధిదారులకు పథకాలు అందేటట్లు తమ వంతు ప్రయత్ని స్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు దివ్వి నాగరాజు, లావు సుబ్బారావు, కొమ్మినేని వెంకటేశ్వర రావు, ముళ్ళపూడి నాగేశ్వరరావు, లావు అప్పారావు, రత్నకుమారి, లావు చౌడేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మిక సంఘం సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, సహచర మంత్రివర్యులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గుంటూరు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గుంటూరు విద్యుత్ భవనంలోని సూపరింటెండెంట్ కార్యాల యం నందు ఉన్న దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం విద్యుత్ కార్మిక సంఘ నాయకులు అర్లయ్య, ప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు రాబో యే రోజుల్లో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం తరుపున ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉమా మహేశ్వరరావు, రెడ్డి శ్రీను, కాపూరి శ్రీను, కసుకుర్తి సురేష్, మేడసాని బ్రహ్మయ్య, అశోక్, సీతారామయ్య, సుబ్బారావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యా శాఖాధికారులు వై.యేసు బాబు, డి.బ్రహ్మేశ్వరరావులు మాట్లా డుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 13న పునః ప్రారంభం కానున్నాయన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 4399మంది విద్యా ర్థులకు స్టూడెంట్ కిట్స్ వచ్చినాయన్నారు. మండల విద్యావనరుల కేంద్రానికి వచ్చిన వీటిని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసి నట్లు చెప్పారు. మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

101 టెంకాయలు కొట్టిన ఉమ్మడి కూటమి శ్రేణులు

విశాలాంధ్ర-దుర్గి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మహాశక్తి పీఠం అడిగొప్పల శ్రీనిదానం పాటి శ్రీలక్ష్మీ అమ్మ వారికి దుర్గికీ చెందిన సొసైటీ మాజీ ప్రెసిడెంట్ భీమా ఎర్ర శేషయ్య కుమారుడు పుల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ ఉమ్మడి కూటమి శ్రేణులు బుధవారం 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. రాష్ట్ర ఉమ్మడి కూటమి అధినేతలు నారా చంద్రబాబునాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్, దగ్గుపాటి పురంధేశ్వరి, మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి కూటమి టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికీ, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలుకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమా వెంకటే శ్వర్లు, భీమా రామకృష్ణ, ఆరే నీలేంద్ర, కొంగల మణి కంత, వల్లెబోయిన రాజు, నక్క పవన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

వర్శిటీకి సెలవులు పొడిగింపు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలలకు వేసవి సెలవులను పొడిగిస్తూ వర్సిటీ అధికా రులు నిర్ణయం తీసుకున్నారు. వర్సిటీ కళాశాలలు, బాలబాలికల వసతి గృహాలను సిద్ధం చేస్తున్నారు. వాటి దృష్ట్యా ఈ నెల 18 నుంచి కళాశా లలో ప్రారంభించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి

విశాలాంధ్ర-దుర్గి : విద్యుత్ షాక్ గురై పశువుల కాపరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శ్యామరాజుపురం గ్రామ పొలాల్లో బుధవారం జరిగింది. ఎస్సై కోటయ్య వివరాల ప్రకారం మేకల సురేష్ (19 సంవత్సరాలు) పశువులు మేపడానికి పొలానికి వెళ్ళాడు. ఓ రైతు ట్రాన్స్ఫార్మర్స్ వద్ద క్రింద పడిన వైర్లు గమనించకపోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే దుర్మరణం పాల య్యాడు. ఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదం జరిగిన తీరును పరిశీలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడిలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-దుర్గి : దాడిలో ముగ్గురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామంలో ఒకే సామాజిక (ఎస్సీ) వర్గానికి చెందిన చల్లగుండ్ల సామియేలు, లూతమ్మ, ఎండూరి పిచ్చయ్య తమ్ముడు భార్యను తిట్టుచుండా మమ్మలనే తిట్టుచు న్నాడని జాషువా, విజయ్ కుమార్, శ్రీనుతో పాటు మరికొందరు కలిసి పిచ్చయ్య, సామియేలు, లూతమ్మ ఇంటివద్దకు దాడి చేసి గాయ పర్చారు. క్షతగాత్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 20 గ్రామాలలో ఉన్న ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు జేబీ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు తెలిపారు. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలు ధీటుగా విద్యార్థినీ, విద్యార్థులకు చదువును బోధించడం జరుగుతుంద న్నారు. ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మిడ్డిమిల్స్ పోషరులతో కూడిన ఆహారాన్ని అంది స్తున్నామన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాలలకే పంపించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంయు-2 సత్యనారాయణ, ఉపాధ్యాయులు కె.వి రమణ, కాసు నాగభూషణ్ రెడ్డి, జయరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో స్వీట్లు పంపిణీ..

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహో త్సవం, వినుకొండ ఎమ్మె ల్యేగా జీవి ఆంజనేయు లుని అఖండ మెజారిటీతో గెలిపించిన సందర్భంగా పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్, టీడీపీ నాయకులు గంధం కోటేశ్వరరావు బుధవారం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సవాలతో మిఠాయిలు పంచారు. వార్డ్ కౌన్సిలర్, గంధం కోటేశ్వరరావుకు వాటి ప్రజలు అభినందనలు తెలిపారు.